క్లుప్తంగా

బస్సు సౌకర్యం కల్పించాలి

బల్మూర్: మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం జిల్లా నాయకుడు దేశ్యానాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని ఎనిమిదేళ్ల కిందట రద్దు చేయడంతో గ్రామస్తులు మూడు కిలోమీటర్లు నడిచి బస్సులు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ప్రస్తుతం గ్రామం మీదుగా లింగాల–తెలకపల్లి ప్రధాన రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మించారని వెంటనే ఈ మార్గం ద్వారా గ్రామానికి బస్సులు నడిపించాలని కోరారు. సమస్య పరిష్కరించకుంటే గ్రామస్తులతో కలిసి అచ్చంపేట–లింగాల రహదారిపై రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

ఉప్పునుంతల: విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండ శ్రద్ధతో చదివి ఉన్నతస్థానంలో స్థిరపడాలని పీహెచ్‌సీ వైద్యాధికారిణి స్వప్న ఆకాంక్షించారు. గురువారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో మద్యం, ధూమపానం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్‌ను విడుదల చేశారు. 28న పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతునట్లు పేర్కొన్నారు. విజయ్‌గౌడ్, పెద్దయ్య యాదవ్, జంగయ్య, గంగాధర్, గణేష్, శ్రీధర్, శేఖర్‌గౌడ్, రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత

తెలకపల్లి: బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత అని కోనేరు సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు గురువారం మహిళా సాధికారత విభాగం , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ మహతి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సంధ్య, డాక్టర్ మాధురిలు విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఉమాదేవి, అధ్యాపకులు వనిత, ఆశా బేగం పాల్గొన్నారు.

ఆరు పశువులు చోరీ

వెల్దండ: మండలంలోని చెర్కూర్, భర్కత్‌పల్లి గ్రామాల్లో ఆరు పశువులు చోరీ అయిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్‌ఐ కురుమూర్తి వివరాల ప్రకారం చెర్కూర్ గ్రామానికి చెందిన కేశమోని లక్ష్మయ్యకు చెందిన మూడు పశువులు, భర్కత్‌పల్లి గ్రామానికి చెందిన కంచె రాములు, అయిలయ్య, వెంకటయ్యలకు చెందిన ఒక్కొకటి చొప్పున దుండగులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. పశువుల చోరీపై బాధితుడు లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని జరుపులతండా, కిష్టంపల్లితండా, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో నియోజకవర్గ ఎక్సైజ్ సర్కిల్, మహబూబ్‌నగర్ డివిజన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. 16 లీటర్ల సార, 100 కేజీల నల్లబెల్లం పౌడర్, 10 కేజీల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బంది తాజుద్దీన్, రఘు, పరశురాం, కృష్ణవేణి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల ధర్నా

కొల్లాపూర్: బీఎల్‌ఓలుగా విధులు నిర్వహించిన అంగన్‌వాడీ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న మూడు సంవత్సరాల డబ్బులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్లు ధర్నా నిర్వహించారు.

సీడ్‌బాల్స్ తయారీ

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఓ పాఠశాలలో వాసవీక్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్‌లను గురువారం తయారు చేశారు. మొత్తం కోటి సీడ్ బాల్స్ తయారీలో భాగంగా ఇప్పటికే 5 వేల సీడ్‌బాల్స్‌ను సిద్ధం చేశారు. హరికృష్ణ, సత్యం, ఆంజనేయులు, అశోక్, వివేకానంద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మన్ననూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ


కొల్లాపూర్‌లో ..

ఐలమ్మ ఆశయాలు సాధిద్దాం

సాక్షి, నెట్‌వర్క్: చాకలి ఐలమ్మ ఆశయాలు సాధిద్దామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, ఏఆర్ ఏఎస్పీ భరత్, ఏఆర్ డీఎస్పీ చారి పాల్గొన్నారు.

■ మన్ననూర్‌లోని శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి అంబేడ్కర్ కూడలిలో వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై నివాళులర్పించారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. డీటీ రవూఫ్, కార్యదర్శి భీముడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

■ నాగర్‌కర్నూరల్ జిల్లా కేంద్రంలోని హౌజింగ్‌బోర్డులో ఐలమ్మ విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ తిమ్మాజిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లిలో నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకల్లో తిరుపతయ్య, జంగిరెడ్డి, నిరంజన్, బాలస్వామి, మైబు, భాస్కర్, హాజరయ్యారు.

■ తెలకపల్లిలోని మండల కాంప్లెక్స్ ఎదుట ఐలమ్మ విగ్రహానికి తహసీల్దార్ జాకీర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, రజక సంఘం గౌరవ అధ్యక్షుడు బక్కయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ జీవితం ఆదర్శమని కొనియాడారు.



నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అధికారులు

■ కొల్లాపూర్ పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ పీజీ కళాశాల, డిగ్రీ కళాశాల, ఆర్‌ఐడీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.

■ పెద్దకొత్తపల్లితో పాటు కల్వకోలులో బీజేవైఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారి జేకె మోహన్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

■ చారకొండలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్ హాజరై నివాళులర్పించారు.

■ ఉప్పునుంతల మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు కాశన్న, కృష్ణయ్య, విజయ్, సాయిబాబు, జంగయ్య, తిర్పతయ్య, పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను కొనియాడారు.

■ లింగాల మండల కేంద్రంలోని ఏకలవ్య చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు గౌరయ్య, నాయకులు పాల్గొన్నారు.

■ పెంట్లవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో తహసీల్దార్ జయంతి హాజరై మాట్లాడారు. ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.


పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలులో..


తెలకపల్లిలో..


ఉప్పునుంతలలో

ఎంఈఓలకు సన్మానం



నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నూతన ఎంఈఓ సత్యనారాయణశెట్టికి ఉపాధ్యాయ సంఘాలు స్వాగతం పలికాయి. అలాగే గతంలో తిమ్మాజిపేట మండల ఎంఈఓగా విధులు నిర్వర్తించిన శ్రీనివాసులుతో పాటు, ఇన్‌చార్జ్ ఎంఈఓ వ్యవహరించిన భాస్కర్‌రెడ్డిలను సన్మానించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు రమేష్‌పవార్, యాదయ్య, నజీర్, శ్రీనివాసులు, పవన్‌కుమార్, జహీరుద్దీన్, జైపాల్‌రెడ్డి, శేఖర్, సుధీర్, రఘు, పీఆర్సీలు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈఓగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

తాడూరు: మండల విద్యాధికారిగా ఇంద్రకల్ జీహెచ్‌ఎం జి శ్రీనివాస్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం రమేష్, అనీల్‌రెడ్డి, ప్రసాద్, ఉపాధ్యాయులు ఎంఈఓకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

చారకొండ: పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అన్నారు. మండలంలోని జూపల్లిలో ప్రభుత్వ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వేదిక ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి తక్షణమే రూ.2 లక్షలతో నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారు. 10 తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు నగదు అందజేస్తామన్నారు. సత్తారి శ్రీను, సిరాజ్, జంగయ్య, అర్జున్, రమేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పోషణ్ అభియాన్



పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, గర్భిణులు, బాలింతలు, వైద్యులు, హాజరయ్యారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. ప్రభాకర్, వినోద్, మంజుల, శోభ, నాగమణి, సువర్ణ, శోబారాణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీపతిరావు మృతి తీరని లోటు

నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ ఉద్యమంలో శ్రీపతిరావు కీలకపాత్ర పోషించారని ఆయన మరణం తీరనిలోటు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అన్నారు. గురువారం స్థానిక వెలమ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన శ్రీపతిరావు దశదినకర్మలో ఆయన పాల్గొని నివాళి అర్పించారు. వంగూరి జయశంకర్, మిద్దె మల్లేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రశస్త యాప్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న చంద్రశేఖర్

కోడేరు: ప్రశస్త యాప్‌పై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తునట్లు ఐఆర్‌ఈపీ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ నెల 26 నుంచి అక్టోబర్ 26 వరకు 1వ తరగతి ఇంటర్ వరకు విద్యార్థులకు 60 అంశాలపై సర్వే చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు రఫీ, రాజు, స్వప్న, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

యాప్ వినియోగంపై శిక్షణ

తెలకపల్లి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం ప్రశస్త యాప్ సర్వేపై ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విలీన విద్య సమన్వయ కర్త వెంకటయ్య మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సర్వే చేపట్టాలన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ రాజశేఖర్‌రావు, ఇంక్లూడివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్‌పర్సన్ రాజవర్ధన్ ప్రశస్త యాప్ వినియోగం, విద్యార్థుల్లో మానసిక, శారీరక సమస్యలు, విద్యాసమస్యలు ఎలా గుర్తించాలో వివరించారు. నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, సుదర్శనాచారిలు, మల్లేష్, రాజశేఖర్‌రావు, ఐఈఆర్‌పీ రాజవర్ధన్‌రెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ ప్రగతికి పాటుపడుదాం

ఉప్పునుంతల: పీఏసీఎస్ ప్రగతికి పాటుపడుదామని పాలకవర్గం, సహకారం సంఘం సభ్యులకు చైర్మన్ సత్తు భూపాల్‌రావు సూచించారు. గురువారం స్థానిక పీఏసీఎస్‌లో చైర్మన్ అధ్యక్షతన మహాజన సభ (సర్వసభ్య సమావేశం) నిర్వహించారు. గడచిన అర్ధ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సంఘం ప్రగతిని వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు జమ, ఖర్చులు, అదేవిధంగా అక్టోబర్ నుంచి 2025 మార్చి వరకు రాబోయే అర్ధ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆమోదించారు. సంఘం బైలాను సవరణ చేసి జిల్లా సహకార అధికారి పంపించారు. సమావేశంలో మాజీ చైర్మన్ మద్దు నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు నారాయణరెడ్డి, రవీందర్‌రావు, శ్రీనివాసులు, సాయిబాబు, కల్పన, గేమ్యా, లింగమయ్య, కృష్ణయ్య, వెంకటమ్మ, పీఏసీఎస్ సీఈఓ రవీందర్ రావు, సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భూపాల్‌రావు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ఉప్పునుంతల: విజయ డెయిరీ ద్వారా పాడి రైతులకు అందాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం రూ. 50 కోట్లు విడుదల చేయడంతో గురువారం మండల కేంద్రంలో పాడి రైతులు సీఎం రేవంత్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. విజయ డెయిరీ గ్రామ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

రైతుల హర్షం

వెల్దండ: మండలంలోని కుప్పగండ్లలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాడి రైతులు పాలాభిషేకం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు విడుదల చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. బీఎంసీ చైర్మన్ శ్రీనునాయక్, చెన్నయ్యగౌడు, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నారకట్లరమేష్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.


వెల్దండ మండలం కుప్పగండ్లలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు

రేపటి ధర్నాను విజయవంతం చేద్దాం

చారకొండ: కల్వకుర్తి పట్టణంలో ఈ నెల 28న నిర్వహించే బీసీ మహాధర్నాను విజయవంతం చేద్దామని తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ కులాల నాయకులు సమావేశం అయ్యారు.

గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి

లింగాల: మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాట్రావత్ రఘుపతి రాథోడ్(37) గుండె పోటుతో గురువారం మృతిచెందాడు. 15 ఏళ్లుగా వివిధ దిన పత్రికలో పనిచేశాడు. జర్నలిస్టు ఆకస్మిక మృతిపై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అచ్చంపేట ప్రెస్‌క్లబ్ యూనియన్ నాయకులు, మండల ప్రెస్‌క్లబ్ కన్వీనర్ శ్రీనివాస్‌రావు, సభ్యులు రఘుపతిరాథోడ్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త రాంజీనాయక్ బాధిత కుటుంబ సభ్యులకు రూ.20 వేలు, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి రూ.6 వేలు, డాక్టర్ శోభన్ బాబు రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుడికి భార్య అలివేల, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.


రఘుపతిరాథోడ్(ఫైల్)

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

మన్ననూర్: కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మన్ననూర్‌లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, గిరిజన బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన తాగునీరు ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ముందుకు వచ్చిన సీడీఎఫ్ ప్రతినిధులను అభినందించారు. అనంతరం బాలికల పాఠశాలలోని విద్యార్థినులతో ఆయన సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీడీఓ ఫిరంగి, ఫౌండేషన్ ప్రతినిధులు పురుషోత్తం రావు, శ్రీనివాస్‌రావు, ముజీబ్, హెచ్‌డబ్ల్యూఓలు రాములు, తిరుపతమ్మ హన్మంత్, నాయకులు గోపాల్‌రెడ్డి, అంతటి మల్లేష్, హరినారాయణ, రవి, రహీం, హన్మంత్‌రెడ్డి, శ్రీనివాసులు, రేణయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, కృష్ణగోపాల్, యశ్వంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని నిరసన

తాడూరు: మండలంలోని కొమ్ముకుంట తండా, ఐతోల్ మధ్య ఉన్న మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వానంగా తయారైంది. దీంతో గురువారం తండామహిళలు రోడ్డుపై నిరసన తెలిపారు. వెంటనే రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాలినడకన కూడా వెళ్లలేని దుస్థితిలో ఉందని వాపోయారు. అధికారులు రోడ్డును పరిశీలించి తాత్కాలిక మరమ్మతు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు

తాడూరు: తన పొలంగా దౌర్జన్యంగా కాల్వ తీసిని తిరుపతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని తుమ్మలసూర్ గ్రామానికి చెందిన రైతు లక్ష్మణాచారికి గురువారం డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ అలీకి ఫిర్యాదు చేశారు. కాల్వ ఎందుకు తీస్తున్నావు అని అడిగితే దాడికి పాల్పడుతున్నాడని, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు.

ప్రొసీడింగ్స్ అందజేత

తాడూరు: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ రమేష్ పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో సిలిండర్‌పై ప్రభుత్వ సబ్సిడీకి సంబంధించిన ప్రొసీడింగ్‌లను ఆయన అందజేశారు. , మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, పరశురాములు, లింగం, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అక్రమాలలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ దొందు దొందే

కల్వకుర్తిరూరల్: అక్రమాలకు పాల్పడటంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు దొందు దొందేనని బీజేపీ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎర్రకుంటలో జరిగిన అక్రమాలపై పెద్ద ఎత్తున విమర్శలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు నోరుమెదకపోవడం ఏంటని ప్రశ్నించారు. కబ్జాలను ఆయా పార్టీల నాయకులు రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోవడం దారుణమన్నారు. మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రూ.30 లక్షల వరకు అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు దుర్గా ప్రసాద్, నరెడ్ల శేఖర్‌రెడ్డి, పాలకూర్ల రవిగౌడ్, సురేందర్‌గౌడ్, నర్సింహ, బాబిదేవ్, వివేకానంద, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రవాసీ ప్రజావాణి' ఏర్పాటు అభినందనీయం



అచ్చంపేట రూరల్: గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 'ప్రవాసీ ప్రజావాణి' ప్రత్యేక కౌంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక కౌంటర్‌ను ఎన్‌ఆర్‌ఐ సెల్ విభాగం ప్రతినిధులు పరిశీలించారు. ప్రభుత్వం ప్రతి మంగళ, శుక్రవారాలలో నిర్వహిస్తున్న 'ప్రజావాణి' వ్యవస్థలోనే ప్రవాసుల కోసం ఒక ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎన్‌ఆర్‌ఐలు భీంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

భూమి పూజ

ఊర్కొండ: మండల కేంద్రంలో నాబార్డ్ నిధులతో నిర్మించనున్న దుకాణ సముదాయానికి కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి భూమి పూజ చేశారు. యాసంగి సీజన్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో గుద్దేటి వెంకట రెడ్డి, వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ , డైరెక్టర్ పుల్లా రెడ్డి, రాము నాయక్, ఎండీ ఫరీద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ



ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామిని గురువారం ఎంపీ డీకే అరుణ దర్శించుకున్నారు. అంతకుముందు దేవాలయ ఈఓ సత్య చంద్రారెడ్డి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో ఎంపీని ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు, బీజేవైఎం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, నాయకులు జనార్దన్ రెడ్డి, రేపని శ్రీనివాస్, పరశురాములు పాల్గొన్నారు.

విద్యా అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం



నాగర్‌కర్నూల్: విద్యా అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు గది నిర్మాణం కోసం గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలకు ఎంపికలు

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 29న రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి డా.సోలపోగుల స్వాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14, 16, 18, 20 విభాగాల్లో పాల్గొనే బాలబాలికలు హాజరుకావాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్: 9866469054, 6281468004 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

స్వయం ఉపాధికి చేయూత

వెల్దండ: మండలంలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన ఏకుల అర్జున్ జీవనోపాధి కోసం టాస్క్ సీఈఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.43 వేలు విరాళం అందజేశారు. గ్రామస్తులు రవి, ఉపేందర్, నరేష్ ఉన్నారు.

జోనల్ లెవల్ స్పోర్ట్స్‌కు విద్యార్థుల ఎంపిక

లింగాల: మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహానికి చెందిన నలుగురు విద్యార్థులు జోనల్ లెవల్ స్పోర్ట్స్‌కు ఎంపికైనట్లు హెచ్‌డబ్ల్యూఓ సనాతన బాలస్వామి గురువారం తెలిపారు. ఈ నెల 25న అచ్చంపేటలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, లాంగ్‌జంప్, షార్ట్ పుట్ పోటీలలో విద్యార్థులు నితిన్, యశ్వంత్, చరణ్, లోకేష్ ప్రతిభ కనబర్చినట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులను సన్మానించారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

లింగాల: మండలంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులపై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ ఆంజనేయులు అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులు, సీజనల్ వ్యాధుల నివారణ, డంపింగ్ యార్డులలో ఎరువుల తయారీ, తాగునీటి ఇబ్బందుల నివారణ తదితర అంశాలపై చర్చించారు. కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, ఉపాధి సిబ్బంది, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తిరూరల్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీటీల యూనియన్ జిల్లా నాయకుడు రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. జీఓ నంబర్ 25 రద్దు చేయాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ శంకర్‌నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో రాజేందర్, పర్వతాలు, వెంకటయ్య, నరేష్, కిషన్‌రెడ్డి, భవానీ, రాధిక, రేణుక, కవిత తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల విరాళం

చారకొండ: మండలంలోని చంద్రాయన్‌పల్లిలో ముదిరాజ్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సహకరించాలని గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు గురువారం వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావును జూపల్లిలో ఆయన నివాసంలో కలిశారు. ఆయన స్పందించి రూ. 2 లక్షల నగదును విరాళంగా అందజేశారు. మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, శేఖర్ గౌడ్, ముదిరాజ్ కమిటీ సభ్యులు సత్తయ్య, మాణిక్యం, రాగయ్య, శ్రీనయ్య ఉన్నారు.

